క్లుప్తంగా

రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యువకులు

కమాన్‌పూర్: మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇనగంటి రామారావు పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ అభిమానులు గురువారం రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఓరుగల్లు వలంటరీ బ్లడ్‌సెంటర్ ఆధ్వర్యంలో సభ్యులు రక్తం సేకరించారు. రక్తదానం చేసిన 40 మందికి పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. రక్తదానం చేసిన వారికి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్‌లు తాటికొండ శంకర్, నీలం సరిత, నాయకులు పీట్ల గోపాల్, అనీల్‌గౌడ్, గాదె సదయ్య, నీలం శ్రీనివాస్, సాన సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదానం


అన్నదానం ప్రారంభిస్తున్న ఆర్జీ-2 జీఎం

యైటింక్లయిన్‌కాలనీ: శ్రీరామ నవమి సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఉద్యానవనంలో గురువారం షిర్కె బస్‌స్టాఫ్ వాసుపుత్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆర్జీ-2 జీఎం మనోహర్ ప్రారంభించారు. శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి దాదాపు 500 మంది కాలనీ ప్రజలు హాజరై అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం వారసంతలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

శ్రీరామభక్తుల శోభాయాత్ర



కాల్వశ్రీరాంపూర్: మండలకేంద్రంలో శ్రీరామ భక్తుల శోభాయాత్ర కోలాహలంగా నిర్వహించారు. హనుమాన్ మాలధారులు, శ్రీరామభక్తులు, భజనలు కీర్తనలతో ఊరేగింపు చేశారు. మహిళలు దాండియా నృత్యం చేస్తూ ఆడిపాడారు. జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, ఎంపీటీసీ గూడెపు జనార్దన్‌రెడ్డి, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బాణసంచా కాల్చారు. మహిళలు మంగళహారుతులు పట్టారు.

షిర్డీ ఆలయం నుంచి పట్టు వస్త్రాలు సమర్పణ


పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న చైర్మన్ సతీశ్‌కుమార్

రామగుండం: రైల్వేస్టేషన్ రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలకు శ్రీషిర్డీ సాయిబాబా ఆలయకమిటీ ప్రతినిధి కన్నూరి సతీశ్‌కుమార్ స్వామివార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కలవేణి మల్లేశం, కె.సాంబయ్య, టి.శంకర్, కిన్నెర ఉదయ్, మహేష్, కె.రాకేశ్, అక్షయ్, రాచకట్ల సతీశ్, ఎం.తిరుపతి, ఎ.సుధాకర్ తదితరులున్నారు.

అంజన్న ఆలయానికి వెండి తొడుగు బహూకరణ


వెండి తొడుగు అందిస్తున్న జగన్‌మోహన్‌రావు దంపతులు

రామగిరి: ముత్తారం మండలకేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి గురువారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్ రావు దంపతులు రూ.5లక్షల విలువైన వెండి తొడుగును బహూకరించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అర్చకుడు సముద్రాలసంతోషాచార్యులకు గ్రామస్తుల సమక్షంలో అందించారు. అర్చకులు జగన్‌మోహన్‌రావు దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించి శాలువతో సన్మానించారు.

ఘనంగా రాములోరి కల్యాణం


సీతారాముల ఉత్సవ విగ్రహాలను పెళ్లి మండపానికి తీసుకెళ్తున్న సభ్యులు


సుల్తానాబాద్‌రూరల్ : ఐతరాజుపల్లిలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు


గోదావరిఖని: కోదండ రామాలయంలో కల్యాణం వీక్షిస్తున్న భక్తులు


కమాన్‌పూర్‌లో ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న కాలనీవాసులు


పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఆర్జీ-2 జీఎం మనోహర్ దంపతులు


విగ్రహాలను తీసుకువస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత



గోదావరిఖని/మంథని/పెద్దపల్లిరూరల్/కమాన్‌పూర్/జూలపల్లి/సుల్తానాబాద్‌రూరల్/రామగిరి/రామగుండం/కాల్వశ్రీరాంపూర్/పాలకుర్తి/సుల్తానాబాద్/ఓదెల/ఎలిగేడు/ఫెర్టిలైజర్‌సిటీ: పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో అర్చకులు సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్నిచర్యలు తీసుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సీతారాముల కల్యాణం వీక్షించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. పలు ఆలయాల్లో అన్నదానం నిర్వహించారు.


రామగిరి: కల్యాణోత్సవంలో పాల్గొన్న పుట్టమధు, ఆర్జీ3 జీఎం


మంథని: శ్రీరాంనగర్ సీతారాముల ఆలయంలో పూజలు


సీతారామ కల్యాణోత్సవంలో ఎన్టీపీసీ ఈడీ సునీల్‌కుమార్


రామునిగుండాలను పరిశీలిస్తున్న ఏసీపీ గిరిప్రసాద్


జ్యోతినగర్: తాళిబొట్టు చూపుతున్న అర్చకులు


పట్టువస్త్రాలు తీసుకుస్తున్న చైర్మన్ మేకల మల్లేశంయాదవ్


ఓదెల: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


మజ్జిగ పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, ఎస్సై జీవన్


మల్యాపూర్ ఆలయంలోని ఉత్సవ మూర్తులు


ఫెర్టిలైజర్ సిటీ ఆలయంలో సీతారాముల కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

మంత్రకూట వేమనకు ఘన నివాళి

మంథని: మంత్రకూట వేమనగా పేరుగాంచిన మంథనికి చెందిన రావికంటి రామయ్య వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక గాంధీచౌక్ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రామయ్య సేవలను కొనియాడారు. రామయ్య రచనలు, కవితలు సమాజంలోని అసమానతలు, కష్టాలను ప్రతిబింబించేలా ఉంటాయని గుర్తు చేసుకున్నారు. మంథని 116 వసంతాల విద్యా మహోత్సవాల్లో భాగంగా రామయ్య గుప్త సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. కార్యక్రమంలో రావికంటి కుటుంబ సభ్యులు, ఆయన కుమారుడు డెప్యూటీ ఎడిటర్ రావికంటి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమాదేవి, ఆయా పార్టీల నాయకులు శశిభూషణ్ కాచే, అజీంఖాన్, బోగోజు శ్రీనివాస్, రాంపర్తి సంతోష్, బత్తుల సత్యనారాయణ, బెజ్జంకి డిగంబర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.


నివాళి అర్పిస్తున్న నాయకులు

రంధ్రాలు పడిన బ్యాగుల్లో బియ్యం సరఫరా

- భారీగా బియ్యం తరుగువస్తోందంటున్న పాఠశాల ఏజెన్సీలు
- ఆవేదన చెందుతున్న భోజన ఏజెన్సీలు

రామగుండం: అంతర్గాం మండలపరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసే మధ్యాహ్న భోజన బియ్యం సంచులకు పెద్దపెద్ద రంధ్రాలు పడి ఉంటున్నాయి. దీంతో డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి పాఠశాలకు చేరుకునే సరికి బియ్యం సంచుల్లో నుంచి సుమారు ఐదారు కేజీలు తరుగు వస్తోందంటూ మధ్యాహ్నభోజన ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఎలాంటి రంధ్రాలు లేని సంచుల్లో వచ్చే బి య్యం కనీసం మూడు కిలోలకు పైగా తక్కువగా వ స్తుండగా రంధ్రాలుగల సంచుల్లో మరింత తరుగు వస్తోందంటున్నారు. అదేవిధంగా గ్రామాల్లోని రేష న్ షాపునకు బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా అ న్ని పాఠశాలలకు సంబంధించి ఒకేచోట బ్యాగులు డంపింగ్ చేస్తుండడంతో పాఠశాలలకు తరలించేందుకు రవాణా ఖర్చులు భారమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల ని కోరుతున్నారు.


రంధ్రం పడిన బియ్యం బస్తాలు

అంబేడ్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గుణపతి

సుల్తానాబాద్: మండలంలోని అంబేడ్కర్ జయంతి ఉత్సవకమిటీ అధ్యక్షుడిగా సుల్తానాబాద్‌కు చెందిన పారుపల్లి గుణపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీసభ్యులు ప్రకటించారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా, అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14న నిర్వహించే అంబేడ్కర్ జయంతికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులుగా కాదాసి చంద్రమౌళి, నిట్టూరి మైసయ్య, బొల్లం లక్ష్మణ్, న్యాతరి శ్రీనివాస్, చిలుక రాజేశం, కోట సురేందర్, ప్రధానకార్యదర్శి, సహాయ కార్యదర్శిగా మధ్యల లింగమ్మ, కల్లెపల్లి రజని, కోదాటి రాజ కొమురయ్య, కన్నూరి ప్రభాకర్, తిప్పారపు లక్ష్మణ్, కనకం విజయ్, కోశాధికారిగా చొక్కా రాజమౌళి, కమిటీ సభ్యులను నియమించారు.



శోభాయాత్రలో మహిళల కోలాటం


జ్యోతినగర్: రాములోరి కల్యాణ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి జ్యోతినగర్ ఏరియాలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్రలో మహిళల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది.



మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో..

పెద్దపల్లిరూరల్: మండలంలో శ్రీరామనవమి సందర్భంగా మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీసీతారామ కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పవన్‌కుమార్,సవిత, శ్రీధర్, రేణుక కిషోర్, షబానాబేగం ఉన్నారు.

సమాచారం

నేడు, రేపు బ్రిడ్జి కోర్సు పరీక్షలు

పెద్దపల్లిరూరల్: జిల్లాలో వొకేషనల్ కోర్సు విద్యార్థులకు శుక్ర, శనివారాల్లో బ్రిడ్జి కోర్సు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ నోడల్ అధికారిణి కల్పన తెలిపారు. బ్రిడ్జి కోర్సు పరీక్షల నిర్వహణకు 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పెద్దపల్లి, గోదావరిఖనిలో రెండేసి చొప్పున, మంథని, సుల్తానాబాద్, శ్రీరాంపూర్, జూలపల్లి, ధర్మారం, ముత్తారంలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

రేపు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి నియోజకవర్గంలోని శారీరక దివ్యాంగులకు ఉపకరణాలను శనివారం పంపిణీ చేసేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి రవుఫ్‌ఖాన్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన అలిమ్‌కో పరికరాలు అందిస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌కమిటీ యార్డు ఆవరణలో నిర్వహిస్తున్న శిబిరానికి వచ్చే దివ్యాంగులు 80శాతం పైగా ఉన్న సదరం సర్టిఫికెట్, నెలకు రూ.10వేల లోపు గల ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, తెల్లరంగు రేషన్‌కార్డు వెంట తెచ్చుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9440852495, 9985699702 లో సంప్రదించాలని సూచించారు.

1న పెద్దాపూర్ లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం ఏప్రిల్ 1న అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 1న శనివారం ఉదయం 11.00 గంటలకు అర్చకుల ఆధ్వర్యంలో లక్ష్మీ సమేత నర్సింహాస్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణం చేయనున్నారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా హాజరుకావాలని కోరారు. చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం కల్పించారు. ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు, ఆలయ ఈవో సదయ్య, దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షించనున్నారు.

నేటి నుంచి జేఎన్టీయూలో బీ జోన్ స్థాయి క్రికెట్ పోటీలు

రామగిరి: మండలంలోని సెంటినరీకాలనీలోని జేఎన్టీయూ ఇంజిజినీరింగ్ కళాశాలలో నేటి నుంచి బీ జోన్ స్థాయి ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. కళాశాల ఆవరణంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. బీ జోన్ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లా ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. కళాశాల యాజమాన్యం సహకారంతో కళాశాల క్రీడాకారులు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించనున్నారు. ప్రతీమ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రాతినిధ్య, ప్రతిభ సర్టిఫికెట్లతో పాటు విజేతలకు బహుమతులు అందించనున్నారు.

1న జూలపల్లి వారసంత తైబజారు వేలం

జూలపల్లి: మండలకేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహించే వారసంత తైబజారు వేలం 1న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య తెలిపారు. ఏప్రిల్ 1, 23 నుంచి 31, మార్చి 24 సంవత్సరం వరకు తైబజారు వసూళ్లకు వేలం నిర్వహిస్తామని పాల్గొనే వ్యక్తులు ముందస్తుగా పంచాయతీ కార్యాలయంలో సంప్రదించి రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి, వేలంలో పాల్గొనాలన్నారు. వ్యక్తులు పంచాయతీకి ఎలాంటి బాకీలు ఉండరాదన్నారు.

నేడు ఇళ్ల పట్టాల పంపిణీ

రామగుండం: కార్పొరేషన్ పరిధిలో జీవో 76 ప్రకారం సింగరేణి ఇళ్ల స్థలాల్లో ఇంటినిర్మాణాలు చేపట్టిన వారికి క్రమబద్ధీకరణలో భాగంగా శుక్రవారం గోదావరిఖని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ఎండీ.జాహెద్‌పాషా తెలిపారు.


అందుబాటులోకి పేదోడి ఫ్రిజ్‌లు

సుల్తానాబాద్: పట్టణంలోని మార్కెట్లో మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే రంజన్లు అందుబాటులోకి వచ్చాయి. ఆదిలాబాద్ రంజన్లు అందుబాటులోకి రావడంతో ప్రజలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.